క్లుప్తంగా

సమాజ సేవకులకు ఎక్సలెన్స్ అవార్డులు

వినుకొండ (నూజెండ్ల): బెజవాడ చారిటబుల్ ట్రస్ట్, లిటిల్ చాంప్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని విష్ణుకుండినగర్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి వివిధ రంగాల్లో విశిష్ట సమాజ సేవకులు 41 మందికి ఎక్సలెన్స్ అవార్డు-2023 ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి పాటుపడే వారిని ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బి.వి.నాగేశ్వరరావు, అకాడమీ చైర్మన్ కె.బుచ్చేశ్వరరావు, వైద్యులు జీవీ హైమావతి, చందోలు నాగవాణి, డాక్టర చందోలు నాగేంద్రబాబు, జాజుల మాల్యాద్రి, జాస్తి వంశీకృష్ణ, కొమ్మ చంద్రశేఖర్, షేక్ జాన్ బాషా, జి.నాగేంద్రుడు, సీమెచ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి యడ్లపాడులో జగనన్న సురక్ష వైద్య శిబిరాలు



యడ్లపాడు: మండలంలోని జాలాది గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై.హనుమారెడ్డి, యడ్లపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి గోపీనాయక్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజ ఆరోగ్య సంరక్షణలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. అక్టోబర్ 4న జగ్గాపురం, జాలాది కలిపి (జెడ్పీహైస్కూల్), 5న లింగారావుపాలెం (గ్రామ సచివాలయ ప్రాంగణం), 6న తుర్లపాడు (పంచాయతీ ఆఫీస్), 7న యడ్లపాడు-2 (జెడ్పీహైస్కూల్), 9న కొండవీడు (జెడ్పీహైస్కూల్), 10న వంకాయలపాడు (జెడ్పీహైస్కూల్), 11న (సొలస జెడ్పీహైస్కూల్), 12న తిమ్మాపురం (జెడ్పీహైస్కూల్), 13న ఉన్నవ (జెడ్పీహైస్కూల్), 16న చెంఘీజ్‌ఖాన్‌పేట (రైతుభరోసా కేంద్రం)లో నిర్వహించున్నట్లు అధికారులు షెడ్యూల్‌ను విడదల చేశారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న భూరక్ష పథకం అమలు

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- తొలివిడత 3465 మంది రైతులకు
- పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు అందుకున్న రైతులతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తహసీల్దార్ కిరణ్‌కుమార్

వినుకొండ(నూజెండ్ల): రైతుల సమస్యలను పరిష్కరించేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వెల్లడించారు. స్థానిక బొల్లా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు పట్టాదారులు పాస్‌పుస్తకాలు అందజేశారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని రైతులకు పాస్‌పుస్తకాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ 1906లో బ్రిటీష్ ప్రభుత్వం హయాంలో భూసర్వే జరిగిందని, అప్ప టి నుంచి వందేళ్ల కాలంలో సర్వే జరగకపోవడంతో రైతులు నిత్యం సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా రీసర్వే ప్రక్రియను ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు చెప్పారు. వినుకొండ రూరల్ మండలంలో 11 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, అందులో తొలి విడత 3465 మందికి పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. భూ సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, సర్వే పూర్తి చేసేందుకు కృషిచేసిన రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు.

అగ్రహారం భూముల రైతులకు పూర్తి హక్కులు

వినుకొండ నియోజకవర్గంలో 18 వేల ఎకరాలకు పైగా అగ్రహార భూములు ఉన్నాయని, వందల ఏళ్ల నుంచి ఆ భూములపై హక్కులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి అసెంబ్లీలో సమస్యను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, రీసర్వేలో భాగంగా అగ్రహార భూముల సర్వే పూర్తి కావచ్చిందని, త్వరలో వారికి కూడా భూములపై పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. గత టీడీపీ పరిపాలన కాలంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

అనంతరం రెవెన్యూ, సర్వే సిబ్బందిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు చెన్నయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, ఎంపీపీ జయశ్రీ వెంకటరామిరెడ్డి, జడ్పీటీసీ విజయలక్ష్మి రాజా, సొసైటీ చైర్మన్ అనుమోలు నాసర రెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, ఒంటేరు ఆంజనేయులు, రొడ్డా పుల్లారెడ్డి, భవనం తాతిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాయితీపై గోధుమపిండి పంపిణీ

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో ఎండీయూ వాహనంను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ఆకస్మికంగా తనిఖీ చేసి లబ్ధిదారులకు గోధుమపిండి సబ్సిడీపై అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న రేషన్ బియ్యం, సరుకులను సక్రమంగా ప్రజలకు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ నెల నుంచి ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులతో పాటు గోధుమపిండిని రాయితీపై ప్రజలకు అందజేస్తుందన్నారు. ఈ గోధుమపిండి బయట దుకాణాల్లో రూ.60 నుంచి రూ.70 వరకు ఉంటుందని, కానీ ప్రభుత్వం రాయితీపై రూ.16లకే అందజేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



గోధుమపిండిని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెన

15 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

వినుకొండ(నూజెండ్ల): మండలంలోని విఠంరాజుపల్లి సాయిబృందావనం (చిన్నషిరిడీ) అఖండ జ్యోతి ప్రదాత హిమాలయ గురూజీ ఆశీస్సులతో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు జరుగుతాయని శాంతిఆశ్రమం ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హిమాలయ గురూజీ చేతుల మీదుగా ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతదేశంలో మునుపెన్నడూ జరగని విధంగా రెండవసారి అంగరంగ వైభవంగా జరిగే దసరా నవరాత్రులు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కొరకు కలకత్తా కళాకారులతో అమ్మవారి మట్టి విగ్రహాలను తయారు చేయించి దివ్య అలంకరాలు, నివేదనలు జరుపుతామన్నారు. కార్యక్రమంలో పెండేల పుల్లారావు, కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, పెండేల మోహన్ రావు, కాశీ, సురేష్, ఏరువా నాగమునిరెడ్డి, రెడ్డి వెంకటరత్నం, జెట్టి శ్రీనివాసరావు, అచ్యుత సుబ్బారావు, మేడం రమేష్, మేడపి వెంకట్రావు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న హిమాలయ గురూజీ

ఏఎంజీ పాఠశాలకు స్వచ్ఛతా పురస్కారం

చిలకలూరిపేట: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా భావించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. స్వచ్ఛత లీగ్ 2.0 లో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఏఎంజీ హైస్కూల్‌కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రఫాని మాట్లాడుతూ ఏఎంజీ పాఠశాల ప్రాంగణంలో పాటిస్తున్న స్వచ్ఛతా ప్రమాణాలను గుర్తించి పాఠశాలకు ఈ అవార్డు అందజేయడం జరిగిందని చెప్పారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులతో స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఎంజీ సంస్థ సీఏవో బి.మాశిలామణిను సన్మానించి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, ఏఎంజీ హైస్కూల్ హెచ్ఎం కృపాదానం పాల్గొన్నారు.



స్వచ్ఛతా పురస్కారం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

పవన్ కల్యాణ్‌కు పౌరుషం లేదు!

రాష్ట్ర కాపు యువసేన అధ్యక్షులు

శావల్యాపురం: జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్‌కు పౌరుషం లేదని రాష్ట్ర కాపు యువసేన అధ్యక్షులు కర్లా శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ గతంలో తన తల్లిని దూషించిన తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. పవన్ కల్యాణ్‌కు పౌరుషం చచ్చిపోయిందని, గుంటూరు కారం తినాలని ఎద్దేవా చేశారు. ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు మలిశెట్టి నరేష్, తెలప్రోలు రాఘవేంద్ర రావు, రవికుమార్ పాల్గొన్నారు.

వినుకొండలో వాలీబాల్ క్రీడా పోటీలు

వినుకొండ టౌన్: నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వాలీబాల్ క్రీడా పోటీలు, ఎంపికలను వినుకొండ పట్టణ శివారులోని లయోలా ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రవి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలను అండర్ - 14, 17 విభాగాలలో బాలబాలికలకు నిర్వహించగా, ఎంపికైన విద్యార్థులను వేజండ్లలో ఈ నెల 6న జరగనున్న జిల్లా స్థాయి జట్టుకు ఎంపికచేస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బి.అనురాధ, కె.వి. రమణబాబు, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు యలమంద, బాలభాస్కర్, చిరంజీవి, రాధాకృష్ణమూర్తి, రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రవి

చేతి రాతతో మంచి విజయాలు

నాదెండ్ల: అందమైన చేతిరాతతో మంచి మార్కులతో పాటూ అనేక రంగాల్లో మెరుగైన విజయాలు సాధించవచ్చని వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ విజేత షేక్ జున్నుసాహెబ్ చెప్పారు. మండలంలోని ఎండుగుంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షేక్ జున్ను సాహెబ్ ఆధ్వర్యంలో కాలిగ్రఫీ ద్వారా చేతిరాతలో శిక్షణనిచ్చారు. 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తమ చేతిరాతతో తలరాత మార్చుకోవచ్చన్నారు. చేతివ్రాత మెరుగు పరచుకునేందుకు కొద్దిపాటి శిక్షణ చాలన్నారు. కార్యక్రమంలో పీఎంసీ నందిగం సాంబయ్య, హెచ్ఎం బి.రామ లక్ష్మణ్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పీడీ శ్రీనివాసరావు, ఎంవి సుబ్బారావు పాల్గొన్నారు. జున్నుసాహెబ్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సత్కరించారు.



విద్యార్థులకు శిక్షణనిస్తున్న షేక్ జున్నుసాహెబ్

ఆదర్శనీయుడు మహాత్మా గాంధీ

- ప్రపంచ దేశాలకు అహింస మార్గాన్ని చూపించిన మహాత్ముడు
- నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు



స్టేషన్ రోడ్డులో గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహానాయకుడని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక కోట సెంటర్, మునిసిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, వివిధ ప్రజా ప్రతినిధులతో కలిసి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేశారు. పట్టణంలోని రెడ్డినగర్‌లో నివాసం ఉండే కె.శకుంతల అనే వృద్ధురాలికి గోపిరెడ్డి చారిటీస్ తరపున రూ.15వేలు విలువ గల చెవిటి మెషీన్ అందజేశారు. ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తూరి కిషోర్‌బాబు, విగ్రహ కమిటీ సభ్యులు మద్ది రామబ్రహ్మానందరావు, బోయిన సుబ్బారావు, సూదుల గుంట్ల వెంకటరావు, మాజీ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి, దివ్వెల రామకృష్ణ, వి.సాంబశివరావు పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో..

మహాత్మా గాంధీజీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ పెద్ద పాఠమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని రైల్వే ఫస్ట్‌గేట్ వద్దనున్న ఏ.పీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికలు రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన గాంధీజీ జయంతోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, వందేమాతరం గేయ ప్రదర్శన తిలకించి అభినందించారు. గతంలో పాఠశాలకు సందర్శించిన సమయంలో ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల(ఎన్ఈసీ) విద్యాసంస్థల డైరెక్టర్, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ రూ.50వేల ఆర్థిక సహాయంతో బాలికలకు బహూకరించిన స్పోర్ట్స్ డ్రెస్ (దుస్తులు)లను ఎమ్మెల్యే గోపిరెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా తన జన్మదిన సందర్భంగా వచ్చిన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లలో 500 పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎం.విజయకుమారి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యులు మల్లెల అశోక్, విద్యావేత్త వద్దుల సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, రైస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఊర భాస్కరరావు, ఆర్య వైశ్య నాయకులు మద్ది రామబ్రహ్మ నందరావు, మేళ్ల చెర్వు ఆంజనేయులు, హాలీవుడ్ రఘు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

వినుకొండలో....

వినుకొండ(నూజెండ్ల): జాతిపిత మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో గల గాంధీజీ విగ్రహాలకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ వెంకట్రావు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విప్పర్లపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి. అంకారావు జాతిపిత పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమాల్లో డీటీ బాల వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ ఎం. చంద్రశేఖర్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, విప్పర్లపల్లి సర్పంచ్ గాదె రామిరెడ్డి, పడాల చక్రారెడ్డి, గొడవర్తి వెంకటేశ్వర్లు, పసుమర్తి ఆదినారాయణ, సరికొండ తిమ్మరాజు, పొదర్తి రామకోటేశ్వరరావు, కాకుమాను ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామ సచివాలయ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయలో..

చిలకలూరిపేటటౌన్: ప్రపంచానికి అహింసా, సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలు పరిచయం చేసిన మహనీయుడు గాంధీజీ అని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు చెప్పారు. గాంధీ జయంతి పురస్కరించుకొని సోమవారం విద్యాలయంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నాదెండ్లలో జరిగిన కార్యక్రమంలో మహాత్ముని విగ్రహానికి జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, సర్పంచ్ మొగిలి నాగలక్ష్మి, ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి తహసీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బలరామిరెడ్డి సిబ్బందితో కలిసి నివాళులు అర్పించారు. గణపవరం ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐతా శ్రీనివాసరావు, బాదం సుబ్బారావు, గుర్రం ఆదినారాయణ, రాధాకృష్ణ, అనిల్‌కుమార్, రామస్వామి, హనుమశాస్త్రి, అనిల్ పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని ఎంపీపీ బత్తి రాములు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజీ జయంతిని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీబాషా, మండలస్థాయి నాయకులు, ఎంపీటీసీలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడులో...

యడ్లపాడు: జాతిపితమహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సురేష్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జి.సుజాత ఆదేశాలతో ఆర్ఐ చక్రవర్తి ఆధ్వర్యంలో మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో వీఆర్వో సంఘం మండల అధ్యక్షుడు కేపీ చారి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొని నివాళి అర్పించారు.

గాంధీజీ మార్గం సర్వదా ఆచరణీయం

చిలకలూరిపేట: గాంధీజీ చూపిన శాంతి మార్గం సర్వదా ఆచరణీయమని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. మహాత్మాగాంధీ జయంతిని పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్‌చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, నాదెండ్ల జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, నాయకులు పొట్టి శ్రీరాములు, కొండవీటి ఆంజనేయులు, కోట్యానాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మండలంలోని గ్రామసచివాలయాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు జాతిపిత మహాత్మాగాంధీజీ 154వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ పూలమాలల వేసి ఘన నివాళి అర్పించారు. మండలంలోని కారుమంచి గ్రామసచివాలయంలో ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, ఏపీయం జి.వాసుబాబు, ఏపీవో రామారావు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్,వైఎస్సార్ సీపీ నాయకులు ఏసురాజు, పోట్లూరి ఏడుకొండలు, ముట్లూరి సత్యం,కెవిఆర్ మోహన్‌చందు,కొండారెడ్డి, జవంగుల బాబు, కార్యాలయ సిబ్బంది కారుబోలు భారతి వలంటీర్లు పాల్గొన్నారు.

జాతిపితకు ఘనంగా నివాళులు

నరసరావుపేట: నియోజకవర్గంలోని పలుచోట్ల గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జేఎన్‌టీయూ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల అర్పించి మాట్లాడారు. 1930లో మహాత్మా గాంధీకి 'మ్యాన్ ఆఫ్ ది ఇయర్' బిరుదును టైమ్ మ్యాగజైన్ ఇచ్చిందన్నారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడు గాంధీనేని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. కె. శోభన్ బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్సీయూ ఆధ్వర్యంలో.....

స్వాతంత్ర్య సమరంలో హింసకు తావులేకుండా బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కల్పించిన మహానుభావుడు జాతిపిత మహాత్మాగాంధీనని ఎన్సీయూ నాయకులు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా అధ్యక్షులు ఎల్‌వీ రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి యూ.చంద్రజిత్‌యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.యం.సుభాని, రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు షేక్ కరిముల్లా, ఏరియా కార్యదర్శులు భీష్మరావు. రామలింగయ్య, అక్కిరెడ్డి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ హాలులో...

స్థానిక బార్ అసోసియేషన్ హాలులో మహాత్మాగాంధీ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు అమూల్య తదితర న్యాయవాదులు పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

నరసరావుపేట: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ కొండవీడు ఇఎన్‌టీ హాస్పిటల్‌లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 246మంది పేషెంట్లకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 53మందికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించాలని నిర్ణయించారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. జాతీయ పర్వదినాల సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డిని అభినందించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 53 మందికి ఉచితంగా ముక్కు, చెవి, గొంతు ఆపరేషన్లు చేయనున్నట్లు డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మొత్తం రూ.5 వేల విలువైన ఉచిత పరీక్షలు నిర్వహించి రూ.1.85 లక్షల విలువైన మందులను ఉచితంగా అందజేశామన్నారు. డాక్టర్లు కె.శ్రీవర్షిని, రామమోహన్ రెడ్డి, సుధీర్‌చంద్ర, శ్రీదర్, కల్యాణ్, ఆడియాలజిస్టు మణికంఠ, భూలక్ష్మి, మేనేజర్ మహేష్ రోగులకు పరీక్షలు, సేవలు అందజేశారన్నారు.



చిలకలూరిపేటలో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వినుకొండలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెన



బార్ అసోసియేషన్ హాలులో మహాత్ముడి చిత్రానికి నివాళులు అర్పిస్తున్న న్యాయవాదులు

గొరిజవోలులో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

నాదెండ్ల: మండలంలోని గొరిజవోలు గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ప్రారంభమైంది. నాదెండ్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. రెండో విడతలో సర్వే పూర్తయిన అనంతరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. 14 రకాల పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులు ఉచితంగా అందిస్తామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో అవసరమైన వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు టోకెన్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాదెండ్ల సొసైటీ చైర్మన్ కురుకుట్ల వెంకటరెడ్డి, ఏఎన్ఎంలు విజయకుమార్, ఎంఎల్‌హెచ్‌పీ స్వప్న, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఆరోగ్య సర్వే నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

ఘనంగా లియాఫీ ఫార్మేషన్ డే వేడుకలు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయంలో ఏజెంట్స్ యూనియన్ 59వ లియాఫీ ఫార్మేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు చెరుకూరి హరనాథ్ బాబు మాట్లాడుతూ ఏజెంట్స్ అభివృద్ధిలో లియాఫీ యూనియన్ పాత్ర, రాబోయే రోజుల్లో ఏజెంట్స్ అభివృద్ధి గురించి, తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. బ్రాంచి మేనేజర్ లక్ష్మానాయక్ మాట్లాడుతూ ఏజెంట్స్ ఐక్యంగా పోరాడి తమ డిమాండ్స్‌ని నెరవేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీఎం వెంకటేష్, యూనియన్ నాయకులు బాలిరెడ్డి, ఆదిరెడ్డి, కాళ్ల విజయ్‌కుమార్, ఏడుకొండలు, టి. కృష్ణారెడ్డి, వి.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎల్ఐసీ అధికారులు, ఏజెంట్లు

ఇద్దరు నిందితులు అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సురేంద్రబాబు సోమవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు ములకలూరు గ్రామం వద్ద తనిఖీలు నిర్వహించి అక్రమంగా మద్యం కలిగి ఉన్న కండ్లగుంట ఆంజనేయులును అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 12 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా చిత్రాలయ థియేటర్ వద్ద మరో వ్యక్తి రాజును అరెస్ట్ చేసి అతని వద్ద 9 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్ల ఎస్ఐ తెలిపారు.

లబ్ధిదారులకు ప్రతినెలా వైఎస్సార్ పింఛన్ కానుక

బొల్లాపల్లి: మండలంలోని వైఎస్సార్ పింఛన్ కానుకలో భాగంగా 85 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ అందజేశామని ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీబాషా తెలిపారు. వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లతో పాటు ఒంటరి మహిళ, డప్పు, చర్మ కళాకారులు వంటి పలురకాల లబ్ధిదారులకు పింఛన్లు ప్రతి నెలా 1వ తేదీన అందుతున్నాయని తెలిపారు. మండలంలో ప్రస్తుతం 8576మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో చెప్పారు.

జూదరుల అరెస్టు

నాదెండ్ల: చిరుమామిళ్ళ గ్రామ శివారులోని డంపింగ్ యార్డు వద్ద గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో నాదెండ్ల పోలీసులు శనివారం రాత్రి దాడి చేశారు. పేకాటాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,150లు నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బలరామిరెడ్డి తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసరావుపేట డివిజన్
99122 25439 (నరసరావుపేట)
90105 83302
90102 03704 (చిలకలూరిపేట)
97054 44152 (వినుకొండ)
Office mail : sakshigntadvt@gmail.com